సాక్షి
పశ్చిమగోదావరి

శుక్రవారం ; 22 ; డిసెంబర్ ; 2023



కులగణనతో సామాజిక న్యాయం

జాతీయ స్థాయిలో కులగణన నిర్వహించి నప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు అన్నారు. 8లో ▸



వైభవంగా శిఖర ప్రతిష్ఠ

గోపీనాథపట్నంలో భక్తాంజనేయస్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ మహోత్సవం మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతుల చేతుల మీదుగా ఘనంగా జరిగింది. 8లో ▸



వైఎస్సార్‌సీపీలోకి చేరిక

తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలో పలువురు జనసేన కార్యకర్తలు వైఎస్సార్‌ సీపీలో చేరారు. వారికి ముప్పిడి కండువాలు వేసి ఆహ్వానించారు. 8లో ▸

న్యూస్‌రీల్‌

ఓటు విలువ తెలుసుకుందాం



భీమవరంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్‌): ప్రతి ఒక్క ఓటు విలువైనదని, ఓటు ప్రజాస్వామ్య పరిరక్షణకు మూలాధారమని కలెక్టర్‌ పి.ప్రశాంతి అన్నారు. గునుపూడి నాచువారి సెంటర్‌లో శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఓటు విలువ, పవిత్రత, వినియోగంపై ప్రచార భేరి కార్యక్రమాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. చెరుకువాడ రంగసాయి, ఆర్డీఓ శ్రీనివాసులు రాజు, ఎంపీడీఓ వెంకట లక్ష్మి, మున్సిపల్‌ కమిషనర్‌ ఎం.శ్యామల పాల్గొన్నారు.

తణుకులో ఆరిమిల్లి హైడ్రామా

తణుకు అర్బన్‌: బాబు ష్యూరిటీ పేరుతో టీడీపీ కార్యకర్తల ఓటీపీ వ్యవహారంపై ప్రజలు ఎదురుతిరగడం, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తణుకులో టీడీపీ వర్గాలకు చిర్రెత్తుకొచ్చినట్లుంది. కొన్నిరోజులుగా టీడీపీ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమాచారాన్ని సేకరించే నిమిత్తం మొబైల్స్‌కు వచ్చే ఓటీపీలు చెప్పాలని డిమాండ్‌ చేస్తున్నారు. దీనిపై 'సాక్షి'లో 'సమాచార దోపిడీలో టీడీపీ, జనసేన' శీర్షికన వచ్చిన కథనం టీడీపీలో గుబులు పుట్టించింది. దీంతో గురువారం మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ హుటాహుటిన తణుకులో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని దీనంగా చెప్పడంతోపాటు ఓటీపీ చెప్పేందుకు ఇష్టపడిన వారి నుంచి మాత్రమే తీసుకుంటున్నామని చెబుతూ సంఘటనను అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా మారింది. ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారనే విషయాన్ని మరిచి తమ కార్యకర్తలను వేధిస్తారా అంటూ పోలీసులపై జులుం ప్రదర్శించే క్రమంలో విలేకరులను సైతం తమ వెంట రావాల్సిందిగా ప్రాధేయపడి.. పార్టీ శ్రేణులతో కలిసి తణుకు పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. అయితే స్టేషన్‌లో సీఐ, ఎస్సై ఇద్దరూ లేరని తెలిసి ఇంటి ముఖంపట్టారు. ఓటీపీ అడిగిన టీడీపీ కార్యకర్తలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే పోలీసులు ఏంచేస్తారంటూ తణుకువాసులు, పోలీసులు గుసగుసలాడుకున్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం



క్రిస్మస్‌ వేడుకల్లో డీఐజీ అశోక్‌కుమార్‌, జిల్లా ఎస్పీ మేరీప్రశాంతి

ఏలూరు టౌన్‌: జిల్లా పోలీస్‌ శాఖ ఆధ్వర్యంలో ఏలూరు ఏఆర్‌ కార్యాలయ ఆవరణలో గురువారం క్రిస్మస్‌ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏలూరు రేంజ్‌ డీఐజీ అశోక్‌కుమార్‌ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని, ప్రతిఒక్కరూ శాంతి, ప్రేమ మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ క్రీస్తు జీవన విధానం, ఎదుటివారిపై ఆయన చూపిన దయ, ప్రేమను అనుసరించాలని కోరారు. రిటైర్డ్‌ డీఐజీ రమేష్‌బాబు, అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కరరావు, స్పెషల్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ బ్యూరో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఏఆర్‌ అదనపు ఎస్పీ శేఖర్‌, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

నేటి నుంచి జాతీయస్థాయి నృత్యోత్సవాలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరానికి చెందిన అభినయ నృత్య భారతి 28వ జాతీయ స్థాయి నృత్యోత్సవాలు, నృత్య పోటీలు శుక్రవారం ప్రారంభం కానున్నాయని వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్‌ గోపాల్‌ లునాని, నాట్యాచార్య దువ్వి హేమసుందర్‌ ఓ ప్రకటనలో తెలిపారు. హేలాపురి లయన్స్‌ క్లబ్‌ సర్వీస్‌ ట్రస్ట్‌, లయన్స్‌ జిల్లా 316ఏ, నెహ్రూ యువకేంద్రం, హిందూ యువజన సంఘం (వైఎంహెచ్‌ఏ) సహకారంతో ఈనెల 22,23,24 తేదీల్లో స్థానిక వైఎంహెచ్‌ఏ హాల్‌లో నృత్యోత్సవాలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

'అక్షజ'తో సత్ఫలితాలు

ఏలూరు(మెట్రో): మాతా శిశు మరణాల నివారణే లక్ష్యంగా గర్భిణుల్లో రక్తహీనత నివారణకు చేపట్టిన అక్షజ కార్యక్రమం సత్ఫలితాలు సాధించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఏలూరు కలెక్టర్‌ వె.ప్రసన్న వెంకటేష్‌ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో టి.నర్సాపురం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో అమలు చేస్తున్న అక్షజ కార్యక్రమం తీరుపై సంబంధిత అధికారులు, సెయింట్‌ థెరీస్సా మహిళా కళాశాల ప్రతినిధులు, మార్పు సేవాసంస్థ ప్రతినిధులతో ఆయన సమీక్షించారు.

జనాభిమానం.. సేవా సంబరం

జయహో జగనన్న

- ఘనంగా ముఖ్యమంత్రి జగన్‌ పుట్టినరోజు వేడుకలు
- సేవా కార్యక్రమాలతో అభిమానం చాటిన పార్టీ శ్రేణులు
- ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల రక్తదాన శిబిరాలు
- పేదలకు దుప్పట్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు

ఊరూవాడా.. జనాభిమానం ఉప్పొంగింది.. సేవా సంబరం అంబరాన్నంటింది.. సంక్షేమ సారథి, పేదల పెన్నిధి, అభిమాన నేత ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా భారీగా రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మొదలు సీఎం జగన్‌ అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం అర్బన్‌: విద్యార్థినులతో కలిసి కేక్‌ కట్‌ చేస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ



నరసాపురం: వైఎస్సార్‌ సీపీ కార్యాలయంలో కేక్‌ కట్‌ చేస్తున్న చీఫ్‌ విప్‌ ముదునూరి ప్రసాదరాజు

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల వ్యాప్తంగా సీఎం జగన్‌ జన్మదినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు కేక్‌ కట్‌ చేసి వేడుకలు జరుపుకున్నారు. భారీగా రక్తదాన శిబిరాలు, పేదలు, రోగులకు దుప్పట్లు, పండ్ల పంపిణీ, అన్నదానాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఏలూరులోని జెడ్పీ ప్రాంగణంలో జెడ్పీ చైర్‌పర్సన్‌ ఘంటా పద్మశ్రీ నేతృత్వంలో జరిగిన రక్తదాన శిబిరంలో హోం మంత్రి తానేటి వనిత, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని పాల్గొన్నారు. భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, ఉంగుటూరు, కైకలూరు, నరసాపురంతో పాటు మరికొన్ని నియోజకవర్గాల్లో సేవా కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహించారు. అలాగే పలు ప్రాంతాల్లో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, న్యాయవాదులు, జగనన్న ఇళ్ల లబ్ధిదారులు, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా సీఎం జగన్‌ చిత్రపటానికి క్షీరాభిషేకాలు చేసి శుభాకాంక్షలు తెలిపారు.

పశ్చిమగోదావరి జిల్లాలో..

- తాడేపల్లిగూడెం జెడ్పీ హైస్కూల్‌లో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విద్యార్థినులతో కలిసి కేక్‌ కట్‌ చేశారు. పట్టణంలో పార్టీ పట్టణాధ్యక్షుడు గుండుమోగుల నాగు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పట్టణంలోని ఏరియా ఆస్పత్రి వద్ద కొట్టు విశాల్‌ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆయా సచివాలయాల పరిధిలో నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.
- నరసాపురంలోని పార్టీ కార్యాలయం వద్ద చీఫ్‌ విప్‌ ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సీతారామపురం సౌత్‌ గ్రామంలో జరిగిన వేడుకలకు చీఫ్‌విప్‌ ముదునూరి, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌ హాజరయ్యారు. మొగల్తూరు మండలంలోని రామన్నపాలెంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.
- భీమవరంలో ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మొక్కలు పంపిణీ, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వీరవాసరం మండలం నవుడూరు జంక్షన్‌లో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.
- తణుకులో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్‌, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్‌ చైర్మన్‌ గుబ్బల తమ్మయ్య వృద్ధులు, పేదలకు దుప్పట్ల పంపిణీ, ప్రభుత్వాసుపత్రిలో రోగులు, బాలింతలకు పండ్లు, బ్రెడ్‌ పంపిణీ చేశారు. యువత ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. ఆశ్రమాల్లో భోజనం వసతి ఏర్పాటు చేశారు. అత్తిలిలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.
- పాలకొల్లులోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మెగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేయగా ఇన్‌చార్జి గోపి రక్తదానం చేశారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. టీటీడీ బోర్డు మెంబర్‌ మేకా శేషుబాబు ఆధ్వర్యంలో పూలపల్లిలో వేడుకలు నిర్వహించి పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. గుడాల గోపి, పార్టీ నాయకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, ఎస్సీ కమిషన్‌ సభ్యుడు చెల్లెం ఆనంద ప్రకాష్‌ పాల్గొన్నారు.
- ఉండి నియోజకవర్గంలో డీసీసీబీ చైర్మన్‌ పీవీఎల్‌ నర్సింహరాజు నేతృత్వంలో వేడుకలు జరిగాయి. కాళ్ల మండలం పెదఅమిరంలో రక్తదాన శిబిరాన్ని క్షత్రియ కార్పొరేషన్‌ చైర్మన్‌ పాతపాటి శ్రీనివాసరాజు, సీనియర్‌ నాయకులు గోకరాజు రామరాజు ఏర్పాటుచేశారు. పాలకోడేరు మండలం ఎస్‌.కొండేపూడి గ్రామంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌ కేక్‌ కట్‌ చేశారు. ఆకివీడులో పార్టీ నాయకులు పేదలకు అన్నదానం చేశారు.
- ఆచంట నియోజకవర్గం పోడూరు మండలం తూర్పుపాలెంలో వేడుకలను రాజమండ్రి అర్బన్‌ డెవలప్‌మెంట్‌ మాజీ చైర్‌పర్సన్‌ మేడపాటి షర్మిలా రెడ్డి కేక్‌ కట్‌ చేసి ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.

ఏలూరు జిల్లాలో..

- ఏలూరు జిల్లాపరిషత్‌ ప్రాంగణంలో ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్‌ ఘంటా పద్మశ్రీ, బీసీ జిల్లా విభాగ అధ్యక్షుడు ఘంటా ప్రసాద్‌ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి తానేటి వనిత, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని, నగర మేయర్‌ షేక్‌ నూర్జహాన్‌ పాల్గొని కేక్‌ కట్‌ చేసి అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే ఏలూరు నగరంలో కొత్తపేటలో సచివాలయ సిబ్బంది సీఎం జగన్‌ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయగా ఎమ్మెల్యే ఆళ్ల నాని పాల్గొన్నారు.
- జంగారెడ్డిగూడెంలో ఎంపీ కోటగిరి శ్రీధర్‌ ఆధ్వర్యంలో సీఎం జగన్‌ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మళ్లీ సీఎం జగనే కావాలని కోరుకుంటూ చేపట్టిన పాదయాత్రను ఎంపీ శ్రీధర్‌ ప్రారంభించారు. చింతలపూడి, కామవరపుకోట మండలాల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వీఆర్‌ ఎలీజా పాల్గొని కేక్‌ కట్‌ చేశారు.
- కైకలూరు రైల్వేస్టేషన్‌ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలిసి కేక్‌ కట్‌ చేశారు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొని ఎమ్మెల్సీ జయమంగళ రక్తదానం చేశారు.
- నూజివీడులోని చిన్నగాంధీబొమ్మ సెంటరు, నూజివీడు మండలం బత్తులవారిగూడెంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మేకావెంకట ప్రతాప అప్పారావు పాల్గొని కేక్‌ కట్‌ చేశారు. అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు.
- పోలవరం నియోజకవర్గంలో బుట్టాయగూడెం, కొయ్యలగూడెం జెడ్పీ హైస్కూళ్లలో విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కేక్‌ కట్‌ చేశారు. పోలవరం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో పార్టీ శ్రేణులు వేడుకలు నిర్వహించారు.
- ఉంగుటూరు మండలం చేబ్రోలులో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు కేక్‌ కట్‌ చేసి అనంతరం రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. భీమడోలు, నిడమర్రు, గణపవరం మండలాల్లో పార్టీ మండల నాయకులు వేడుకలు నిర్వహించారు.
- దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం మొండూరులో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కేక్‌ కట్‌ చేసి వేడుకలు ప్రారంభించారు. పెదవేగి, పెదపాడు, దెందులూరు, ఏలూరు మండలాల్లోని ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



ఏలూరు : రక్తదాన శిబిరంలో మంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యే ఆళ్ల నాని, జెడ్పీ చైర్‌పర్సన్‌ ఘంటా పద్మశ్రీ



పాలకొల్లు అర్బన్‌ : రక్తదానం చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



భీమవరం (ప్రకాశం చౌక్‌) : రక్తదాతలకు పండ్లు అందిస్తున్న విప్‌ గ్రంధి శ్రీనివాస్‌, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌



తణుకు అర్బన్‌ : పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్‌

పేదలకు ఉన్నత విద్యే లక్ష్యం

భీమవరం: పేద విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి శిఖరాలు అధిరోహించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ అన్నారు. గురువారం స్థానిక పొట్టిశ్రీరాములు గరల్స్‌ హైస్కూల్‌లో విద్యార్థులకు ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌, కలెక్టర్‌ పి.ప్రశాంతితో కలిసి ఆయన ట్యాబ్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కారీ విద్య బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దివంగత వైఎస్సార్‌ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ పథకాన్ని తీసుకువస్తే.. దానిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్ది సీఎం జగన్‌ అమలు చేస్తున్నారన్నారు. కలెక్టర్‌ ప్రశాంతి మాట్లాడుతూ సీఎం జగన్‌ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీతో గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టారన్నారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌ మాట్లాడుతూ విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని, ఈ దిశగా విప్లవాత్మక సంస్కరణలకు సీఎం జగన్‌ శ్రీకారం చుట్టారన్నారు. ఆర్డీఓ కె.శ్రీనివాసులురాజు, డీఈఓ ఆర్‌.వెంకటరమణ, డీవైఈఓ డి.శ్రీరామ్‌, మున్సిపల్‌ కమిషనర్‌ ఎం.శ్యామల, ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహారాజు, రాష్ట్ర గౌడ సంఘం డైరెక్టర్‌ కామన నాగేశ్వరరావు పాల్గొన్నారు.



భీమవరంలో ట్యాబ్‌లు అందిస్తున్న విప్‌ శ్రీనివాస్‌, ఎమ్మెల్సీ కవురు, కలెక్టర్‌ ప్రశాంతి

విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్‌: రాష్ట్రంలో విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తును అందించడమే ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఉపముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు గురువారం ఆయన ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలను దీటుగా ఎదుర్కొనేందుకు కార్పొరేట్‌ స్థాయిని మించి సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. విద్యార్థులు విద్యా అంశాల కోసం ట్యాబ్‌లను సాంకేతికంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇందులో ఇతర వెబ్‌సైట్లు వినియోగించేందుకు వీలులేదని, దీని ద్వారా విద్యార్థులకు ట్యాబ్‌లు విద్యాపరంగానే ఉపయోగపడతాయన్నారు. ఆర్థికంగా బలపడిన వారి పిల్లలతో పోటీ పడేలా ప్రభుత్వ విద్యారంగంలో పెనుమార్పులు తీసుకువచ్చిన ఆదర్శ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. ట్యాబ్‌లు ఇచ్చిన జగన్‌ మామ ఆశయాన్ని నిలిపేలా విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. డీఈఓ వెంకటరమణ, డీవైఈఓ రవీంద్రభారతి, ఎంఈఓ హనుమ, మున్సిపల్‌ కమిషనర్‌ డాక్టర్‌ అనపర్తి సామ్యూల్‌, నాయకులు కర్రి భాస్కరరావు, రామిరెడ్డి రామారెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థినులకు ట్యాబ్‌లు అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

ముక్కోటికి ముస్తాబు

- నేటి మధ్యాహ్నం 2 గంటల నుంచి శ్రీవారి గిరి ప్రదక్షిణ
- రేపు ఉదయం 4.30 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం



కాంతులీనుతున్న ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయ రాజగోపురాలు

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల వేంకటేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ, ఉత్తర ద్వార దర్శనానికి క్షేత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యింది. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీవారి పాదుకా మండపం వద్ద గిరి ప్రదక్షిణ వేడుక ప్రారంభం కానుంది. ముక్కోటిని పురస్కరించుకుని శనివారం ఉదయం 4.30 గంటల నుంచి శ్రీవారి ఉత్తర ద్వార దర్శన భాగ్యాన్ని కల్పించనున్నారు. ఈమేరకు ఏర్పాట్లను ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు, ఈఈ డీవీ భాస్కర్‌, భీమడోలు సీఐ భీమేశ్వర రవికుమార్‌, ఎస్సై టి.సుధీర్‌ గురువారం పరిశీలించారు.

ఉత్తర ద్వార దర్శనానికి వెళ్లేదిలా..

- ఉచిత దర్శనం, రూ.100, రూ.200, రూ.500 టికెట్లు తీసుకునే భక్తులు ఆలయ తూర్పు ప్రాంతంలోని షాపింగ్‌ కాంప్లెక్స్‌ వెనుక క్యూలైన్ల ద్వారా ఆలయంలోకి ప్రవేశిస్తారు.
- గోవింద దీక్షాదారులు, స్థానికులు దక్షిణ రాజగోపురం మీదుగా క్యూలైన్‌ ద్వారా ఆలయంలోకి ప్రవేశిస్తారు. స్థానికులను ఇటుగా ఉదయం 10 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారు.
- వీఐపీలు, వీవీఐపీలు అనివేటి మండపం నుంచి తూర్పు రాజగోపురం మీదుగా ప్రవేశిస్తారు.
- దర్శనం టికెట్లను క్యూలైన్‌లోనే విక్రయిస్తారు.
- ప్రొటోకాల్‌ కార్యాలయాన్ని జంటగోపురాల ప్రాంతంలో ఏర్పాటుచేశారు.
- క్యూలైన్లలో ప్రతి 50 మీటర్లకు ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ గేట్‌ ఏర్పాటుచేశారు.

శ్రీవారి నిజరూప దర్శనం : ముక్కోటి ముందు రోజు నుంచి శ్రీవారు నిజరూపంలో భక్తులకు దర్శనమిస్తారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం నుంచి నిజరూపంలో దర్శనమివ్వనున్నారు. ఉత్తర ద్వార దర్శనానికి 60 వేల మంది భక్తులు వస్తారని, ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. శనివారం రాత్రి 9 గంటల వరకు ఉత్తర ద్వార దర్శన వేడుకలను నిర్వహిస్తామన్నారు.

'విశ్వకర్మ' శిక్షణ ప్రారంభం

నరసాపురం రూరల్‌: సంప్రదాయ చేతి వృత్తిదారుల అభ్యున్నతే లక్ష్యంగా విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్టు కలెక్టర్‌ పి.ప్రశాంతి తెలిపారు. గురువారం సీతారామపురంలోని లేసుపార్కులో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో భాగంగా టైలరింగ్‌, చేపల వేటకు ఉపయోగించే వలల తయారీ, తాపీమేస్త్రి పనులకు శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. చేతి పనుల వారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యత పెంచడం, దేశీయ గ్లోబల్‌ మార్కెట్‌తో అనుసంధానించడం ప్రధాన ఉద్దేశమన్నారు. ఐదు రోజులపాటు శిక్షణ ఇస్తామని, రోజుకు రూ.500లతో పాటు మరో రూ.వెయ్యి ప్రోత్సాహకరంగా లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందన్నారు. అలాగే రూ.15 వేల విలువైన పనిముట్ల కిట్లు అందిస్తామన్నారు. వ్యాపారాభివృద్ధికి రూ.3 లక్షల రుణం మంజూరు చేస్తామన్నారు. మినిస్ట్రీ ఆఫ్‌ స్కిల్‌ డెవలప్‌మెంట్‌ (ఎంఎస్‌డీ) డిప్యూటీ డైరెక్టర్‌ పి.చంద్రమౌళి, ఆర్డీఓ ఎం.అచ్యుత అంబరీష్‌, ఎన్‌ఎస్‌డీసీ సీనియర్‌ ఎనలిస్ట్‌ (న్యూఢిల్లీ) శరణ్య, జిల్లా నైపుణ్య శిక్షణ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ సీఈఓ శ్రీపతి, డీఆర్‌డీఏ డీపీఎం కె.శ్రీనివాస్‌, ఎంపీడీఓ కేవీ వీరభద్రరావు, తహసీల్దార్‌ ఫాజిల్‌, లేసుపార్కు అధ్యక్షురాలు పులపర్తి మహాలక్ష్మి పాల్గొన్నారు.



శిక్షణ ప్రారంభిస్తున్న కలెక్టర్‌ ప్రశాంతి

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేత ప్రవీణ్



మేదినరావుపాలెంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న టీడీపీ నేత ప్రవీణ్

దెందులూరు: మేదినరావుపాలెం గ్రామ టీడీపీ నేత మొటపర్తి ప్రవీణ్ గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ప్రవీణ్‌కు పార్టీ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, సర్పంచ్ ఎం.దుర్గాకుమారిరాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడికొండ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ అంగడాల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అంగడాల సీతారావమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు మేడికొండ రాజా, నాయకులు, కార్యకర్తల సమక్షంలో ప్రవీణ్ పార్టీలో చేరారు.

పాలిటెక్నిక్ రీజనల్ స్పోర్ట్స్ మీట్‌లో పతకాలు



గూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో విజేతలతో నిర్వాహకులు

పెంటపాడు: తాడేపల్లిగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ 2023–24 రీజనల్ మీట్ గురువారం ముగిసింది. మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీలలో ఏలూరు సీఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ ఫణీంద్ర ప్రసాద్ తెలిపారు. ఏపీ నిట్ డీన్ డాక్టర్ వీరేష్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను అభినందించారు. పోటీల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి 11 కళాశాలల నుంచి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నవ వధువు మృతదేహం లభ్యం



పెనుగొండ: వడలికి చెందిన నవ వధువు కోరాడ సత్యవతి(19) మృతదేహం లభ్యమైంది. గురువారం తెల్లవారుజామున గోదావరిలో తేలడంతో మత్స్యకారుల సాయంతో బంధువులు మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. వరుడు శివరామకృష్ణ, వధువు సత్యవతిలు కలిసి దూకినా, శివరామకృష్ణ ప్రాణాలతో బయటపడ్డాడు. దీనిపై బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని తణుకు ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.



ఏలూరు (టూటౌన్) : ఏలూరు బార్ అసోసియేషన్ హాల్ వద్ద లా నేస్తం లబ్ధిదారులు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం



తణుకు అర్బన్ : తణుకు సజ్జాపురంలో ఎండీయూ రేషన్ వాహన డ్రైవర్లు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుంటున్న దృశ్యం



ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమలలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్లు

మళ్లీ మీరే రావాలి

సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్ని ఉమ్మడి పశ్చిమ గోదావరిలో జిల్లాలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తమ జీవితాల్లో వెలుగులు నింపాయంటూ అనేక మంది లబ్ధిదారులు స్వచ్ఛందంగా కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. మళ్లీ జగనే సీఎం కావాలంటూ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఉంగుటూరు : రాచూరు సచివాలయంలో కేక్ కట్ చేస్తున్న వలంటీర్లు



పోలవరం రూరల్ : పోలవరంలో టీబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వృద్ధులతో కేక్ చేయిస్తున్న ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, సర్పంచ్ పోడెం పుష్ప



తణుకు అర్బన్ : తణుకు 11వ వార్డు ఆర్టీఓ కార్యాలయ ప్రాంతంలోని జగనన్న కాలనీలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న లబ్ధిదారులు

కులగణనతోనే సామాజిక న్యాయం



ఏలూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు

ఏలూరు (టూటౌన్): జాతీయ స్థాయిలో కులగణన నిర్వహించిన నాడే సామాజిక న్యాయం, సాధికారత సాధ్యమవుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు అన్నారు. ఏలూరులోని ఆర్ఆర్‌పేటలోని ఓ ప్రైవేటు హాలులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీజేపీ నాయకులు, దాని అనుబంధ సంస్థలు ఓబీసీ కులగణనతోనే సాధికారత సాధ్యమంటూ ఉపన్యాసాలు ఇచ్చారన్నారు. మోదీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి దీనిపై దేశవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు చేపట్టినా కనీసం పట్టించుకోలేదన్నారు. ఓబీసీల పట్ల బీజేపీ, దాని అనుబంధ సంస్థలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయంటూ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి దేశంలోని ఓబీసీలంతా చరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు. ఓబీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంపుదలపై కుంటిసాకులు చెబుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదంటూ దాటవేస్తూ వచ్చారని, అలాంటప్పుడు ఈబీసీలకు 10 శాతం రిజర్వేషన్లు ఏవిధంగా కల్పించారని, దీనికి సుప్రీంకోర్టు అనుమతి ఉందా? అంటూ ప్రశ్నించారు. బీజేపీ వచ్చిన నాటి నుంచి కులవృత్తులకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ సమితి నాయకులు మార్గాని చంద్రకిరణ్, భీమవరపు పాపారావు, వీరంకి పండు, వేగి సిద్ధు, మేకా వెంకటేశ్వరరావు, చిట్టిబొమ్మ రమేష్, పిట్టా పవన్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక



పెదతాడేపల్లిలో జనసేన కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్

తాడేపల్లిగూడెం రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం రోజున పార్టీలో చేరడం మంచి నిర్ణయమని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని పెదతాడేపల్లిలో బండారు శ్రీకాంత్, తోట గణపతి ఆధ్వర్యంలో పలువురు జనసేన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఏఎంసీ చైర్మన్ సంపత్‌కుమార్ పార్టీ కండువాలు వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనను చూసి ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైకాల శ్రీనివాస్, పెదతాడేపల్లి సొసైటీ చైర్మన్ పరిమి తులసీదాస్, కారింకి వీర్రాజు, ఆలపాటి కాశీవిశ్వేశ్వరరావు, పరిమి ప్రసాద్, రేలంగి సత్యనారాయణ, చిటకన శ్రీనివాసరావు, కట్టా ఏసు, పోతుల శ్రీను, రేలంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాబుకు దురద ఎందుకు ?

- చంద్రబాబు, పవన్ ఇద్దరూ సత్తు రూపాయలే
- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహనరెడ్డి అభ్యర్థుల ఎంపికలో చేర్పులు మార్పులు చేసుకుంటే చంద్రబాబుకు ఎందుకు దురదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ఇద్దరూ సత్తు రూపాయలేనని వ్యాఖ్యానించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయ వ్యూహాలు, ఎత్తుగడలకు అనుగుణంగా వైఎస్ జగన్‌మోహనరెడ్డి అభ్యర్థులను మారుస్తున్నారని చెప్పారు. జగన్ ఎత్తుగడలు చూసి చంద్రబాబు, పవన్‌లకు గంగవెర్రులెత్తుతుందని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను ఎవరిని పెట్టుకోవాలనేది జగన్ రాజకీయ వ్యూహాలకు అనుగుణంగా ఉంటుందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత 13 జిల్లాల్ని 26 జిల్లాలుగా విభజించారని అన్నారు. దానికి అనుగుణంగానే జిల్లాలు మారుతాయని, మార్పులు చేర్పులు ఉంటాయని కొట్టు తెలిపారు. సొంతంగా పోటీ చేసే సత్తాలేక 25 ఎమ్మెల్యే సీట్లు, రెండు ఎంపీ సీట్ల కోసం చంద్రబాబుకు పవన్‌కల్యాణ్ మోకరిల్లాడని దుయ్యబట్టారు. చంద్రబాబు కూడా తనకు అభ్యర్థులు లేక ఇతర పార్టీల నుంచి ఎవరు వచ్చినా వారికి టిక్కెట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడన్నారు.



తాడేపల్లిగూడెంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

అభ్యర్థులను పెట్టలేని దుస్థితిలో టీడీపీ, జనసేన

అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను పెట్టలేని దుస్థితిలో టీడీపీ, జనసేన పార్టీలు ఉన్నాయన్నారు. తమ పార్టీ వైఎస్సార్‌సీపీ మాత్రం 2024లో జరిగే ఎన్నికల్లో 175 సీట్లు గెలవాలనే లక్ష్యంతో పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి మార్పులు, చేర్పులు చేస్తున్నారన్నారు. వాటిని తాము స్వాగతిస్తున్నామని మంత్రి కొట్టు చెప్పారు. పార్టీ అధ్యక్షుడిగా రాష్ట్రంలో పార్టీ పరంగా ఏ మార్పులు చేయాలో ఎలా నూరుశాతం ఓట్లు సాధించాలో జగన్‌కు తెలుసన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులపై ఎవరిని పోటీకి పెట్టాలో తెలియక తెదేపా, జనసేన అయోమయంలో ఉన్నాయన్నారు. జగన్ నాయకత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఎన్నికల సమయంలో అక్కడక్కడా చేర్పులు, మార్పులు సహజమన్నారు తెదేపా, జనసేన పార్టీలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల పట్ల ఇష్టానుసారం మాట్లాడటం గురువింద గింజ మాదిరిగా ఉందన్నారు. చంద్రబాబు కుప్పం నుంచి చంద్రగిరికి ఎందుకు వచ్చాడని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో వంగలపూడి వనితను పాయకరావుపేట నుంచి కొవ్వూరుకు తీసుకువచ్చి ఎందుకు పోటీ చేయించారని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చి పేద ప్రజలకు అండగా నిలుస్తుందనే లక్ష్యంతో జగన్ మార్పులు చేర్పులు చేసుకుంటున్నారని మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.

ఎన్నికల నిర్వహణలో సమన్వయంతో పనిచేయాలి

భీమవరం (ప్రకాశంచౌక్): శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు తీసుకురావాలని జాయింటు కలెక్టరు ఎస్.రామసుందర్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికలు–2024 ఎన్నికల శిక్షణ కార్యక్రమం సెక్టారు ఆఫీసర్లు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు, ఏఎస్‌వోలు, తదితర సిబ్బందికి జాయింట్ కలెక్టరు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సెక్టారు అధికారులు, సిబ్బంది పాత్ర కీలకమైనదని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు కచ్చితంగా అమలు చేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీప్యాట్స్ ఎలా ఉపయోగించాలి అన్నవి అర్థమయ్యే వరకు ఎన్నిసార్లయినా పరిశీలన చేసుకోవాలన్నారు. శిక్షణ సామగ్రి, ఎన్నిక సామగ్రి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లడం, పోలింగ్ అయిన తర్వాత స్ట్రాంగ్ రూంలకు తరలించటంపై పూర్తి అవగాహన పొందాలన్నారు. చేయాల్సిన, చేయకూడనివి, చెక్ లిస్ట్, హ్యాండ్ బుక్‌ల పంపిణీ, వంటివి సరిచూసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్లపై, రూట్ మ్యాప్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం సెక్టరల్, సెక్టార్ ఆఫీసర్లు వారి పరిధిలో ఉన్న పోలింగ్ స్టేషన్ల మధ్య తిరుగుతూ ఓటింగ్ పక్రియలో వినియోగిస్తున్న ఈవీఎం, వీవీ ప్యాట్‌ల పనితీరుపై వివరాలు సేకరించాలాన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఎన్‌వీఎస్ ప్రసాదయాదవ్, సహాయ ఆడిట్ ఆఫీసరు డి.సావిత్రి, సెక్టారు ఆఫీసర్లు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



తాడేపల్లిగూడెం (టీఓసీ): విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జీఆర్‌కే శాస్త్రి కొనియాడారు. నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలె ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర రెడ్డి పర్యవేక్షణలో విద్యాసంస్థలోని ప్రయత్నం క్లబ్ సౌజన్యంతో పట్టణంలోని కోడే వెంకట్రావు మున్సిపల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మాగంటి అన్నపూర్ణమ్మ ఉన్నత పాఠశాల, పెంటపాడులోని జెడ్పీ ఉన్నత పాఠశాల, పోస్ట్ బేసిక్, ఎస్‌వీఎస్ పాఠశాల, కె.పెంటపాడులోని జెడ్పీ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం దుస్తులు పంపిణీ నిర్వహించారు. డీన్‌లు శాస్త్రి, డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ జీబీ వీరేష్ కుమార్‌లు మాట్లాడుతూ నిట్ విద్యార్థులు చదువులతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు.

వైభవంగా ఆంజనేయస్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ

ఉంగుటూరు: వేద పండితులు మంత్రోచ్చరణల నడుమ గోపినాథపట్నం భక్తాంజనేయస్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ మహోత్సవం ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, సాదినీ కుమారి దంపతులు చేతుల మీదుగా గురువారం వైభవంగా జరిగింది. శిఖరం ప్రతిష్ఠ సందర్భంగా మహాకుంభాభిషేకం నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంతంలో యజ్ఞాలు, యాగాలు ఆగమ శాస్త్రాలమేరకు నిర్వహించారు. విష్వక్ పూజ, పుణ్యాహవచనం, ప్రధానమూల మంత్ర హోమాలు నిర్వహించారు. బలిపీఠం, ఆంజనేయస్వామి వాహనం ఒంటి ప్రతిష్ఠ చేశారు. పూర్ణాహుతి నిర్వహించారు. ధర్మప్రజా పరిషత్ డైరెక్టరు డా.వేదాంతం రాజగోపాల చక్రవర్తి ఆధ్వర్యంలో పూజలు చేశారు. తాడేపల్లిగూడెం, ఉంగుటూరు నియోజకవర్గంలోని ఆంజనేయస్వామి భక్తులు పాల్గొన్నారు. వందలాది మందికి అన్నదానం చేశారు. మంత్రి తమ్ముడు తాతాజీ, కృష్ణకుమారి దంపతులు, కొండయ్య, రాజ్యలక్ష్మి దంపతులు, రామాంజనేయులు, లక్ష్మీతులసీ దంపతులు, నాగభూషణం, పుష్పవతి దంపతులు, సూర్యచంద్రరావు, నాగలక్ష్మి దంపతులు పీటల మీద కుర్చుని పూజల్లో పాల్గొన్నారు.



ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు

ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ నిర్మాణం

ఆలయం ఆగమశాస్త్రం ప్రకారం నిర్మించామని దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. రాతితో ఆలయాన్ని నిర్మించామని తెలిపారు. శాస్త్రం ప్రకారం విగ్రహన్ని మలిచామన్నారు. ఆలయంలో ఏ మూల ఏం ఉండాలనేది పండితుల సూచనల మేరకు ఏర్పాటు చేశామన్నారు. 23న లక్ష చామంతులు, లక్ష తులసీ దళాలతో పూజలు నిర్వహిస్తామని చెప్పారు. ముక్కోటి రోజున లక్ష తమలపాకులతో పూజలు చేస్తామన్నారు. 24న సీతారాముల కల్యాణం నిర్వహిస్తామన్నారు. 25న సామ్రాజ్య పట్టాభిషేకం, స్వామి వారి ఊరేగింపు ఉంటుందని మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.

కుళ్లిన గుడ్లతో చేపల సాగు

కైకలూరు: కుళ్లిన గుడ్లను ఉడకబెట్టి చేపల చెరువులకు మేతగా వినియోగిస్తున్నారని, దీని వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని నత్తగుళ్లపాడు సర్పంచ్ కృష్ణంరాజు, తహసీల్దారు మురళీకృష్ణ రూరల్ పోలీసులకు గురువారం సమాచారం అందించారు. చెరువు అంగన్‌వాడీ సెంటర్, పాఠశాలలకు దగ్గర ఉండటంతో దుర్వాసన వస్తుందని చెప్పారు. తహసీల్దారు బి.మురళీకృష్ణ, సీఐ కృష్ణకుమార్ ఆదేశాలతో పోలీసు, రెవెన్యూ అధికారులు నత్తగుళ్లపాడులో చెరువును పరిశీలించారు. ఎకరం 89 సెంట్లలో ఫంగస్ చేపలకు హైదరాబాదు నుంచి కొనుగోలు చేసిన కోడిగుడ్లను ఉడికించి మేతగా అందిస్తున్నారని గుర్తించారు. ఉడకబెడుతున్న పొయ్యిను గమనించారు. సదురు చెరువు యజమాని నబిగారి వంశీపై కోడి వ్యర్థాల వాడకం కేసును నమోదు చేశారు. అనంతరం కోడిగుడ్లను కొల్లేరు సమీపంలో పూడ్చిపెట్టారు.



నత్తగుళ్లపాడు చెరువు గట్టుపై మేతకు సిద్ధం చేసిన పాడైన కోడిగుడ్లు

చోరీపై కేసు నమోదు

ఉండి: మండలంలోని చిలుకూరులో చోరీపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఎస్సీ ఏరియాకు చెందిన ఇజ్జిని షాలేమురాజు ఇంట్లో గురువారం తెల్లవారు జామున 4:30 గంటల నుండి 5:30 గంటల మధ్య దొంగలు పడ్డారు. షాలేమురాజు ఉద్యోగరీత్యా గల్ఫ్‌లో ఉండటంతో ఆయన భార్య సువార్త కుటుంబ సభ్యులతో కలసి ఉంటున్నారు. లూథరన్‌చర్చ్‌లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని తెల్లవారు జామున జరుగుతున్న ప్రార్థనలకు వెళ్లగా.. దొంగలు ఇంట్లోని బీరువాల్లో ఉన్న 12 కాసుల బంగారం, రూ.73 వేల నగదు, రెండు సెల్‌ఫోన్‌లు, ఇతర వస్తువులు చోరీ చేశారు. తిరిగివచ్చిన వారు దొంగతనం జరిగినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో చోరీ జరిగిన ప్రాంతాన్ని క్లూస్‌టీం పరిశీలించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

ఎస్సీలపై అక్రమ కేసుల రద్దు హర్షణీయం



ముఖ్యమంత్రికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు చెబుతున్న చీకటిమిల్లి మంగరాజు

తాడేపల్లిగూడెం (టీఓసీ): గత టీడీపీ ప్రభుత్వం ఎస్సీలపై పెట్టిన అక్రమ కేసులను రద్దుచేస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు తెలిపారు. సీఎం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం వైఎస్ జగన్‌ని గురువారం సీఎంవో కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్టు పేర్కొన్నారు. ఎస్సీల అభివృద్ధి కోసం పనిచేస్తున్న వైఎస్ జగన్‌ని తిరిగి గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్‌సీపీ తిరిగి అధికారంలోకి రాకపోతే ఇప్పుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆగిపోయి, పేదలకు తీరని నష్టం జరుగుతుందన్నారు.

క్లుప్తంగా

దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించాలి



భవిత సెంటర్‌లో అన్నదానం చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక సుబ్బారావు పేటలోని భవిత సెంటర్‌లో శిక్షణ పొందు తున్న దివ్యాంగుల పిల్లలకు షేక్‌మెహర్‌న్నీసా, ఇబ్రహీం దంపతులు ఆధ్వర్యంలో గురువారం సెంటర్‌లో పెన్నులు, మిఠాయిలు పంచారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు షేక్ దునేష్ అహ్మద్, దిల్షాద్, ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాలీశ్వరయ్య, ఎం.చంద్రకుమారి, బి.నాగలక్ష్మి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బి.జ్యోతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లయన్స్ సేవలు అభినందనీయం



పేదలకు సహాయం చేస్తున్న డైమండ్స్ సభ్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): లయన్స్ క్లబ్ ఆఫ్ డైమాండ్స్ సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. నిరుపేదలకు లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్స్ జోన్ చైర్‌పర్సన్ పేరిచర్ల కృష్ణంరాజు, డైరెక్టర్ సుశీల ఫణికుమార్ ఆధ్వర్యంలో ఐఎఫ్‌బీ పాయింట్ సహకారంతో గురువారం పట్టణంలోని నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, దుస్తులు అందజేశారు. వృద్ధ దంపతులకు మందులు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కొప్పిశెట్టి రమణయ్య, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత



తణుకులో మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

తణుకు: ఈనెల 26 నుంచి జరిగే మున్సిపల్ కార్మికుల సమ్మె విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్, మండల కార్యదర్శి ఎస్.ఆదినారాయణబాబు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా, స్పెషల్ కమిషనర్ వెంకటరమణకు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో గార రంగారావు, మందులయ్య, కె.కేశవ, అయ్యప్ప, ఎ.రమేష్, అర్జి కృష్ణారావు, గట్టు కుసుమ పాల్గొన్నారు.

23, 24 తేదీల్లో తణుకులో బాలోత్సవాలు

తణుకు: విద్యార్థుల్లో నిఘూఢంగా ఉన్న ప్రతిభా సామర్థ్యాల ప్రదర్శనకు బాలోత్సవాలు తోడ్పడతాయని శ్రీశ్రీ సేవా విజ్ఞాన కేంద్ర నిర్వాహకులు పి.దక్షిణామూర్తి, పీఎల్ నరసింహారావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. డిసెంబరు 23, 24 తేదీల్లో తణుకు బాలుర ఉన్నత పాఠశాలలో ఈ బాలోత్సవాలు జరుగుతాయని, ఈ బాలోత్సవాలకు సుమారు 1500 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. 23వ తేదిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ బాలోత్సవాలను ప్రారంభిస్తారని, 24వ తేది ముగింపు రోజు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు చేతులమీదుగా బహుమతి ప్రధానం ఉంటుందని తెలియజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని కుంచనపల్లి, మోదుగ గుంట ఉప కేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్ మార్పు నిమిత్తం శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్టు విద్యుత్ ఈఈ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీంతో కుంచనపల్లి, ఎల్.అగ్రహారం, మోదుగ గుంట, కొండ్రుప్రోలు, మెట్ట ఉప్పరగూడెం, అప్పారావుపేట, ఇటుకులగుంట, కొత్తూరు గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని వన్ టౌన్ ప్రాంతంలోని స్థానిక కొండయ్య చెరువు పరిధిలోని 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఎల్ఐసీ, కడకట్ల ఫీడర్లుకు సంబంధించి విద్యుత్ మరమ్మతుల నిమిత్తం ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఎల్ఐసీ ఆఫీస్, బ్యాంక్ కాలనీ, విద్యుత్ కాలనీ ఏరియాల్లో విద్యుత్ ఉండదని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్



తాడేపల్లిగూడెం రూరల్: ఎల్.అగ్రహారం సచివాలయం వద్ద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సొసైటీ డైరెక్టర్ నీలపాల రామన్న



తాడేపల్లిగూడెం అర్బన్: మంత్రి కొట్టు క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఇరగవరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం చేస్తున్న జెడ్పీటీసీ అంజిబాబు



తణుకు అర్బన్: తణుకులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ రవీంద్రనాథ్

తాడేపల్లిగూడెం రూరల్: పేద ప్రజల పెన్నిధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని తాడేపల్లిగూడెం సొసైటీ డైరెక్టర్ నీలపాల రామన్న అన్నారు. గురువారం మండలంలోని ఎల్.అగ్రహారం సచివాలయం వద్ద సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి, సీఎం జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా అన్నివర్గాల ప్రజలకు మేలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఆర్బీకేల ద్వారా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందించడం జరుగుతుందన్నారు. గతంలో వ్యవసాయ ఉపకరణాలు, ఎరువులు పురుగు మందులు కావాలంటే తాడేపల్లిగూడెం వెళ్లవలసి వచ్చేదన్నారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. గ్రామ స్థాయిలోనే అన్నీ అందుబాటులోకి వచ్చాయన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే, నీలాద్రిపురంలో సర్పంచ్ రాజమహేంద్రవరపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకను నిర్వహించారు. జగన్నాథపురంలో సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక, కొమ్ముగూడెం, బంగారుగూడెం, మాధవరం, అప్పారావుపేట, పట్టింపాలెం, వీరంపాలెం, చినతాడేపల్లి, రామన్నగూడెం, జగ్గన్నపేట, కృష్ణాయపాలెం, నవాబుపాలెం తదితర గ్రామాల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో శీలంశెట్టి బాలాజీ, శీలంశెట్టి శివవెంకటేశ్వరరావు, దంగేటి నారాయణరావు, కొత్తపల్లి అరుణ, కొవిడి మహాలక్ష్మి, వీపీఏ కే.నందిని, వీఆర్వో డి.దుర్గ, డిజిటల్ అసిస్టెంట్ డింపుల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాస్, తాడేపల్లిగూడెం సొసైటీ డైరెక్టర్లు లింగంపల్లి వేమన, చేబోలు కృష్ణ, నీలపాల రామన్న, మాలమహానాడు టి.ప్రేమ్, యు.ఏసురత్నం, ఇళ్ల రాజు, ఇ.గాంధీ, కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్, బి.ఫణికుమార్, వలంటీర్లు, గృహసారథులు, హెల్త్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజారంజక పాలన

పెంటపాడు: రాష్ట్ర ప్రజలలో చిరునవ్వులు చిందించేలా ప్రజారంజక పాలన ముఖ్యమంత్రి జగనన్న సొంతమని పార్టీ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర రైతు కార్యాచరణసమితి ఉపాధ్యక్షుడు నల్లమిల్లి అంజిరెడ్డి పేర్కొన్నారు. మండలంలో పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటపాడులోని పలు గ్రామాల్లో ఆయా గ్రామ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పలువురు కేక్‌లు కట్ చేసి, పేదలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి హైమావతి, పార్టీ అధ్యక్షులు కై గాల శ్రీనివాస్, ఎంపీటీసీ రెడ్డి సూరిబాబు, ఏవీఎస్, గ్రామ ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, బండారు రాంబాబు, రెడ్డి శ్రీను, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జామి కృష్ణ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే రాష్ట్రానికి మహాభాగ్యం

తాడేపల్లిగూడెం అర్బన్ : రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని భావించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పలువురు వైఎస్సార్ సీపీ నాయకుల తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖమంత్రి కొట్టు సత్యనారాయణ క్యాంపు కార్యాలయం వద్ద జగన్ పుట్టినరోజు వేడుకులను ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద కేక్‌ను కట్ చేసి అభిమానులకు, పార్టీ కార్యకర్తలు పంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండుబోగుల నాగు, కొలుకులూరి ధర్మరాజు, కర్రి భాస్కరరావు, బొడ్డు సాయిబాబా, చిటికిన ప్రసాద్, మారిశెట్టి రమణ, నీరుకొండ పండు, కోడే అప్పారావు, మిద్దే ఆదినారాయణ, వట్టి బుజ్జి, షేక్ నౌషద్ అహ్మద్, బోణం విజయనిర్మల, దింటకుర్తి లీలావతి, తాడిపత్తి రజని, ముదునూరు నంద్యాల మేరి, చామన సూర్యచంద్రరావు, మద్దుల ప్రసాద్, కర్నాట కన్నయ్య, బొద్దాని శ్రీనివాస్, అశోక్, తాతా శ్రీనివాస్, చెన్నా జనార్దన్, కోడే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ఇరగవరం: సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మత్స సుబ్బరాజు అన్నారు. గురువారం ఇరగవరం మండలంలోని 21 గ్రామాల్లోని సచివాలయాల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇరగవరం జెడ్పీటీసీ పంపన అంజిబాబు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా తాడేపల్లిలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, సర్పంచ్‌లు కంకిపాటి శ్రీనివాస్, గుడిమెట్ల ఆదిలక్ష్మీ, ఘంటా లక్ష్మీ, చేబ్రోలు స్వరాజ్యం, నాయకులు సత్తి వెంకట రెడ్డి, పులుపు అనిల్, చేబ్రోలు పెద్ది రాజు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాతగా సీఎం జగన్

తణుకు అర్బన్: సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకను తణుకు నియోజకవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు, మహిళల ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, కమిటీ పర్యవేక్షణలో రోగులు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. తణుకు రాష్ట్రపతి రోడ్డులో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తణుకు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో యువత రక్తదానం చేశారు. సంధ్యాజ్యోతి వృద్ధ జనాశ్రమంలో వృద్ధులకు భోజన వసతి కల్పించి వృద్ధులకు దుప్పట్లు అందచేశారు. స్థానిక ప్రేమాన్విత మానసిక పాఠశాలలో దివ్యాంగ చిన్నారులకు భోజన వసతి కల్పించి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, ఎంపీపీ ఆర్.ధనరాజు, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, జంగం ఆనంద్‌కుమార్, ఉండవల్లి జానకి, చేశెట్టి లలితా శంకర్, కారుమంచి యోహాన్, పొట్ల సురేష్, కుడుపూడి చంద్రరావు, నత్తా భానుప్రసాద్, మారిశెట్టి శేషగిరి, తాడిపర్తి వాసు, సామంతుల అప్పారావు, పుల్లెపు సూర్యచంద్రరావు, బొల్లా దుర్గాప్రసాద్, కట్టా కిషోర్, పిల్లి సూర్యారావు, వై.రామకృష్ణ, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

తణుకు అర్బన్:ప్రతి ఇంట్లోను ఒక అన్నలాను, తమ్ముడిగాను, కొడుకుగాను, మామయ్యగానో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెనవేసుకున్నారని జగనన్న కాలనీ లబ్ధిదారులు అన్నారు. తణుకు 11వ వార్డు ఆర్టీవో కార్యాలయ ప్రాంతంలోని జగనన్న కాలనీలో మహిళలు గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జగనన్న కాలనీ లబ్ధిదారులు షేక్ బాజీ, షేక్ అదరాబేగం, మాధవి, ధనలక్ష్మి, సరస్వతి, దిల్‌షుక్‌బేగం పాల్గొన్నారు.

ఎండీయూ వాహన డ్రైవర్ల ఆధ్వర్యంలో..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం స్థానిక సజ్జాపురంలో ఎండీయూ రేషన్ వాహన డ్రైవర్లు కేకు కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

జగనన్న పథకాలే రాష్ట్రానికి శ్రీరామరక్ష

తణుకు టౌన్: జగనన్న సంక్షేమ పథకాలే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, దారం శ్రీను, సొసైటీ అధ్యక్షుడు పి సతీష్ రాజు, పార్టి నాయకులు సొసైటీ అధ్యక్షుడు భూపతిరాజు, వైస్ ఎంపీపీ ఐశెట్టి శేషుకుమారి, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్ దుర్గాప్రసాద్, ఎంపీటీసీలు చుండ్రు శ్యామల, విజయదుర్గ, సుజాత, ఎంపీపీ రుద్ర ధనరాజు, సర్పంచ్ అడ్డా బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, గ్రామ సర్పంచ్ మజ్జి పద్మ, ఎంపీటీసీ కృష్ణవేణి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తుమ్మగంటి నాగ సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు సైదు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుక.

పేదలకు దుప్పట్ల పంపిణీ

అత్తిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకను గురువారం అత్తిలి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మండలపార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమపాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో తిరిగి పట్టంకట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జెడ్పీకోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, సర్పంచ్ గంటావిజేతనాగరాజు, ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి, మండల పార్టీనాయకులు రంభ సూరిబాబు, కందుల సత్యనారాయణ, కోరుకొల్లు వెంకట్రావు, కంకటాల సతీష్, బుడితి సుజన్‌కుమార్, తమ్మాబత్తుల సత్యనారాయణ, వేండ్ర రాంపండు, పూడిమూడి ప్రసాద్, యాళ్ల రాజేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తణుకు టౌన్: తేతలిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



అత్తిలి: పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పార్టీ మండల నాయకులు



పెంటపాడు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సంక్షేమాభివృద్ధికి మళ్లీ జగనే సీఎం కావాలి

25వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



25వ వార్డులో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న చేస్తున్న కర్రి భాస్కరరావు

తాడేపల్లిగూడెం అర్బన్: రాష్ట్రంలో నవరత్నాలతో కూడిన సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని 24వార్డు ఇన్‌చార్జ్ యజ్జల రాంబాబు తెలిపారు. గురువారం పట్టణంలోని 24వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ పేదలకు మంచి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని రూ.25లక్షలకు పెంచారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం జగన్ హయాంలో ప్రజలు సుఖంగా ఉన్నారన్నారు. సీఎం జగన్ సహకారంతో నియోజకవర్గాన్ని వంద కోట్లతో అభివృద్ధి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణను తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించుకొనేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణను గెలిపించాలని ప్రజలకు కోరారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వలంటీర్లకు మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గుండుబోగుల నాగు, కొలుకులూరి ధర్మరాజు, కర్రి భాస్కరరావు, మారిశెట్టి రమణ, కర్నాటి కన్నయ్య, బొద్దాని శ్రీనివాస్, దింటకుర్తి లీలావతి, పట్నాల గణపతి, చామన సూర్యచంద్రరావు, అశోక్ స్థానిక మహిళలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం



బల్లిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు టేబుల్స్‌ను బహూకరిస్తున్న ప్రవాస భారతీయుడు సుధాకర్

అత్తిలి: విద్యార్థి దశ నుంచే జీవితలక్ష్యాలను ఎంచుకుని, వాటిని సాధించే వరకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ప్రవాస భారతీయుడు తమిరస సుధాకర్ అన్నారు. అత్తిలి మండలం బల్లిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల తరగతి గదులకు అవసరమైన రూ. 40 వేలు విలువగల 14 టేబుల్స్‌ను ఎన్ఆర్ఐ తమిరస సుధాకర్ గురువారం పాఠశాలకు బహూకరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించి, మానవ సంబంధాలు, కుటుంబ విలువలు పాటిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసిరెడ్డి బాలలక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైఎస్సార్‌సీఎం దత్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జీసస్ జీవితం అందరికీ ఆదర్శం



దైవసేవకులకు దుస్తులు అందజేస్తున్న ఏపీ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ

పెంటపాడు: జీసస్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ పేర్కొన్నారు. గూడెం కొండాయిచెర్వు వద్ద ఉన్న ఫెయిత్ చర్చిలో గురువారం యునైటెడ్ పాస్టర్స్ అసోషియేషన్(యుపీఏ) ప్రాంతీయ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ సందేశం వినిపించారు. రాష్ట్ర పాస్టర్ల సంఘ నాయకులు, యుపీఏ చైర్మన్ జీజే జ్యోతి ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జాన్‌వెస్లీ కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మన్నా సంస్థకు చెందిన దైవసేవకులు ఎర్నెస్ట్ తాతపూడి, తాడేపల్లిగూడెం, పెంటపాడు, నల్లజర్ల, తణుకు, ఉంగుటూరు తదితర మండలాలకు చెందిన పాస్టర్ల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అనుబంధ విభాగాల కమిటీ సభ్యులకు అభినందనలు



జిల్లా అనుబంధ విభాగాల కమిటీ సభ్యులను సత్కరిస్తున్న మండల పార్టీ నాయకులు

అత్తిలి: వైఎస్సార్ సీసీ కేంద్ర కమిటి నూతనంగా ప్రకటించిన పార్టీ అనుబంధ విభాగాల జిల్లా కమిటీ పదవులు చేపట్టినవారు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ చెప్పారు. అత్తిలి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం జిల్లా కమిటీ పదవులు అధిరోహించిన వారిని పార్టీ తరపున సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ నూతన జిల్లా అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేసి, పార్టీకి మంచిపేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, సర్పంచ్ గంటావిజేతనాగరాజు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

పెంటపాడు: క్రీస్తు చూపిన మార్గం అనుసరణీయమని పలువురు వక్తలు తెలిపారు. ప్రత్తిపాడు సెయింట్ మేరీస్ విద్యాసంస్థలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

బహిరంగ ప్రకటన

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, తణుకు

I.P.No.31/2023

Between :
గొడవర్తి సత్యనారాయణ .... పిటీషనర్
and
జూలూరిసాయి హరిప్రసాద్ మరియు
24 others .... రెస్పాండెంట్స్

పై నెంబరు గ్రంథంలో పిటీషనర్ మీతో కలిపి 25 మందిపై కోర్టులో ఇన్‌సాల్‌వెన్సీ పిటీషన్ దాఖలు చేసుకునియున్నాడు. సదరు పిటిషిన్‌లో మీ అందరి యొక్క హాజరు నిమిత్తం 22-12-23వ తేదీకి వాయిదా వేసియున్నారు.

కావున మీకు ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నయెడల 22-12-23వ తేది ఉదయం 10.30ని॥లకు శ్రీ కోర్టు వారి ముందు స్వయంగా గానీ లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షంలో శ్రీ కోర్టువారు తీర్పు చెప్పెదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ది.21-12-2023
తణుకు

ఇట్లు : నూరంపూడి కామేష్
వివి సత్యసాయి
అడ్వకేట్స్, తణుకు, 98490 90091